# అల్లరి



## తేడాలు కనిపెట్టండి

## చెప్పుకోండి

- నీతో దెబ్బలు తిన్నాను.. నిలువునా ఎండిపో యాను. నిప్పుల గుండం తొక్కాను. గుప్పెడు బూడిదనయ్యాను?

  **- పిడక**

- నిప్పు నన్ను కాల్చలేదు. నీరు నన్ను తడపలేదు. సూర్యుడితో వస్తాను. సూర్యుడితోనే పోతాను?

  **- నీడ**

- ఇద్దరం అన్నదమ్ములం. ఒకరం ఎంతదూరం పోతే.. ఇంకొకరం కూడా అంతేదూరం పోతాం?

  **- కాళ్లు**


## పెద్దల మాట



మన ఆత్మగౌరవాన్ని మనమే కోల్పోవాలి. అంతేతప్ప దాన్ని దిగజార్చే శక్తి ఎవరికీ ఉండదు.

**- మహాత్మా గాంధీ.**





**చుక్కల ఆధా రంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

# సూర్యుడు చంద్రుడు

పత్తిపాక మోహన్

**ఒకపారి** కచేరి కాడ దోస్తులు, ఊరోళ్లందరితోని కూసొని నస్రుద్దీన్ గప్పాలు గొట్టవట్టిండు. అంబటాల్ల అయ్యింది. ఎండ సురసుర గొట్టవట్టింది. అంతట్లకే ఒకాయినె.. ''సూర్యుడు సుర్రుసుర్ర మనవట్టె! నువ్వద్దే.. సూర్యుడు ఎంతైనా గొప్పోడు!'' అంట అన్నడు. ఇంకొకాయినె.. ''కాదుకాదు.. చంద్రుడే ఇంకా గొప్పోడు'' అంట జెప్పిండు. గిట్ల నపరోమాట అనవట్టిండ్లు. ఒకడు సూర్యుడు గొప్పోడంటే.. ఇంకోడు చంద్రుడు గొప్పోడని.. ఇంకోడు చంద్రుడంటె.. వేరోడు సూర్యుడు అనుకుంట.. ఆ లొల్లి ఎంతకు ఒడుత్తలేదు. ఆఖరుకు అందరు.. ''మియా! నువ్వయితే ఉన్నదున్నట్టు జెప్తవు! ఇద్దరిట్ల ఎవలు గొప్పోల్లో జెప్పు?'' అంట నస్రుద్దీన్‌ను అడిగిండ్లు. దానికి నస్రుద్దీన్.. ''అరే దేడ్ దిమాక్ గాళ్లూ.. సూర్యుని కంటే చంద్రుడే గొప్ప. ఎందుకంటే సూర్యుడు పొద్దుగాల అత్తడు. గప్పుడు ఎట్లయినా ఎలుగు ఉంటది. సూర్యుడు ఉన్నా లేకున్నా ఏం ఫాయిదా లేదు! గదే చంద్రుడు మాపటీలికి అత్తడు గదా? గప్పుడు ఎలుగు గావాలెగదా!' అన్నడు. ఈన మాటలిని అందరు ఎల్లెల్కల వడ్డరు!.



## మీకు తెలుసా?



**భూమిపై** దూకలేని ఏకైక క్షీరదం.. ఏనుగు మాత్రమే. అంటే.. అవి ఒక్కక్షణం కూడా నాలుగు కాళ్లనూ ఒక్కసారే గాల్లోకి లేపలేవు. ఎప్పుడూ ఒక్క కాలునైనా నేలపై తప్పకుండా ఉంచుతాయి. పరిగెత్తేటప్పుడు కూడా! ఎందుకంటే, ఇతర క్షీరదాల్లో కాళ్లు నేలనుంచి పైకి నెట్టడానికి వీలుగా ఉంటాయి. ఏనుగు కాళ్లలో అలాంటి ఏర్పాట్లు లేవు. పైగా.. వీటి కాళ్ల ఎముకలు కిందివైపుగా ఉంటాయి. అందుకే, ఏనుగులు ఎగిరి దూకలేవు.

## కనుక్కోండి



**ఈ సీహార్స్ సరైన నీడ ఏదో కనుక్కోండి.**

## పద్యం - భావం

**తనువ దెవరిసొమ్ము తనదని పోషింప**
**ద్రవ్యమెవరి సొమ్ము దాచుకొనఁగ**
**బ్రాణ మెవరి సొమ్ము పారిపోకను నిల్వ**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** ఈ శరీరం ఎవరి సొత్తూ కాదు. ఈ ధనం ఎవరిదీ కాదు. ప్రాణం పోకుండా ఎవరూ ఉండరు. ఇదంతా ప్రకృతి సహజమని అందరూ గ్రహించాలి.